NATIONAL DAIRY DEVELOPMENT BOARD

# ఒకే ఆరోగ్య పద్ధతి ద్వారా రక్తాన్ని పీల్చే పురుగుల నివారణ

## ఎందుకు ఈ రక్తాన్ని పీల్చే పురుగులు తొలగించాలి?

- రక్తాన్ని పీల్చే పురుగులు అనప్లాస్మా, థైలీరియా, బెబీసియా లాంటి ప్రాణాంతక జబ్బులు వ్యాపింపజేస్తాయి
- ఈ పురుగులు అధికంగా ఉంటే పశువులకు రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం, మరియు ఉత్పత్తిలో పెద్ద నష్టం వస్తుంది.
- వీటి కాటు వల్ల చర్మం ఎర్రగా అయి, తీవ్రమైన అసౌకర్యం కలుగుతుంది.
- ప్రతి పురుగు సుమారు 3000 గుడ్లు పెడుతుంది, కాబట్టి ఒకసారి పశువుపై పాకితే నియంత్రించడం చాలా కష్టమవుతుంది.
- ఈ రక్తాన్ని పీల్చే పురుగులు మనుషులకూ అంటుకుని, CCHF లాంటి తీవ్రమైన జబ్బులు కలిగించవచ్చు.

## పశువుల మీద రక్తాన్ని పీల్చే పురుగులు ఎలా పెరుగుతాయి – ఆపే మార్గాలు

ఈ పురుగులు జంతువు మీదకి ఎక్కి అక్కడే పెరిగి నింఫ్ దశలోకి మారతాయి.



**నియంత్రణ చర్యలు:**
- ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు గేదెల మెడ, పొదుగు , తోక వెనక భాగాల్లో చేత్తో గట్టిగా తిప్పి పురుగులు ఉన్నాయా చూసి తొలగించండి.



నింఫ్ దాదాపు 3 వారాల పాటు రక్తం తాగుతూ జీవిస్తుంది, తరువాత గుడ్లు పెట్టడానికి కిందకు దిగి చనిపోతుంది.

**నియంత్రణ చర్యలు:**
- రక్తాన్ని పీల్చే పురుగులను తినే దేశీ కోళ్లు పెంచండి
- పశువులలోనూ, వాటి పశువుల పాకలోనూ తరచూ రక్తాన్ని పీల్చే పురుగులను తొలగించే పనులు చేయండి (డీ-టికింగ్)
- కొత్తగా కొనిన పశువులను పశువుల పాకలో కలపకముందే రక్తాన్ని పీల్చే పురుగులు పూర్తిగా తొలగించాలి
- ఒకే పురుగుల మందు తిరిగి తిరిగి వాడకుండా, EVM (పారంపర్య మందులు) లేదా వేరే వేరే రక్తాన్ని పీల్చే పురుగు మందులు మార్చి మార్చి వాడాలి – లేకపోతే ఈ పురుగులు ఒకే మందుకు అలవాటు పడతాయి



ఒక్క పురుగు సుమారు 3000 గుడ్లు పెడుతుంది

**నియంత్రణ చర్యలు:**
- పశువులనీ, వాటి ఉండే ప్రదేశాన్ని కూడా తరచూ రక్తాన్ని పీల్చే పురుగులు లేకుండా శుభ్రంగా ఉంచాలి.



గుడ్లు పగిలిన తర్వాత, పురుగుల పిల్లలు గడ్డి పైభాగానికి ఎక్కి అక్కడ గుంపుగా చేరుతాయి.

**నియంత్రణ చర్యలు:**
- పురుగులు ఎక్కువగా ఉన్న మైదానాల్లో పశువులకు మేత వేయకండి
- పశువులకు రోజుకో ప్రదేశంలో మేత వేసేలా మారుతూ ఉండండి

## ఆర్థిక ప్రభావం

### రక్తాన్ని పీల్చే పురుగుల నియంత్రణ చెయ్యకపోతే

- బరువు తగ్గడం
- రోగనిరోధక శక్తి తగ్గిపోవడం
- టీకాలు పనిచేయకపోవడం
- రక్తం పీల్చే పురుగుల వల్ల వచ్చే వ్యాధులు ( బెబీసియా , థైలేరియా, అనాప్లాస్మా) వల్ల జంతువులు మరణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.
- పాల ఉత్పత్తి భారీగా తగ్గడం
- చికిత్స ఖర్చులు ఎక్కువగా ఉంటాయి
- జంతువుల నుంచి మనుషులకి వ్యాధులు సోకే ప్రమాదం (ఉదాహరణకి CCHF వంటివి)
- చర్మ అలర్జీలు
- పశువుల సంక్షేమం లోపించడం
- సమీపంలోని పాకల్లోకి పాకే ప్రమాదం ఉంది

### రక్తాన్ని పీల్చే పురుగుల నియంత్రణ చేసినట్లయితే

- మంచిగా మేతను శరీరంలోకి మార్చుకుంటాయి
- రోగనిరోధక శక్తి మెరుగవుతుంది, మందల ఆరోగ్యం బాగుంటుంది
- రక్తం పీల్చే పురుగుల వల్ల వచ్చే వ్యాధుల ముప్పు తక్కువ
- పాల ఉత్పత్తి మెరుగవుతుంది
- చికిత్స ఖర్చులు తక్కువగా ఉంటాయి
- మానవులకు వ్యాధులు సోకే ప్రమాదం తగ్గుతుంది
- పశువుల సంక్షేమం మెరుగవుతుంది

**ఈరోజే టిక్ నియంత్రణ ప్రారంభించండి!**

వీడియోను యూ ట్యూబ్ లో చూడుట కొరకు QR కోడ్ను స్కాన్ చెయ్యండి